నేడు విద్యుత్‌ ఉండని ప్రాంతాలు

లంగర్‌హౌస్‌: విద్యుత్‌ మరమ్మతు పనుల కారణంగా సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ ఓ ప్రకటనలో తెలిపారు.
11కేవీ నీరజ కాలనీ, అల్లూరి సీతారామరాజ్‌ నగర్‌ ఫీడర్ల పరిధిలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 2.30 వరకు నీరజ కాలనీ, మహబూబ్‌ గార్డెన్, చాబ్రా, అక్బర్‌బాగ్, గ్రామర్‌ కాలనీ, బాలాజీ నగర్, సత్యనారాయణ నగర్, క్రిస్టల్‌ గార్డెన్, గుడిమల్కాపూర్, హీరా నగర్, సాయి నగర్, పవన్‌ గార్డెన్, కెఆర్‌కెఎం గార్డెన్, శివబాగ్, మహేష్‌ నగర్, రూఫ్‌ గార్డెన్‌ ప్రాంతాలు.
- ఎన్‌ఎస్‌ఎఫ్‌ కాలనీ ఫీడర్‌ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 సూర్యనగర్, బాల్‌రెడ్డి నగర్, విరాసత్‌ కాలనీ, ఓవైసీ కాలనీ, అక్బర్‌పుర, ఎండీ లైన్స్‌ ప్రాంతాల్లో విద్యుత్‌ సరఫరా ఉండదన్నారు.

స్కేటింగ్‌లో సత్తా


అలీజా బుకారి

చార్మినార్‌: ఖాజాగూడలోని ఓక్రిడ్జ్‌ ఇంటర్నేషనల్‌ స్కూల్‌లో జరిగిన స్పోర్ట్స్‌ ఫెస్ట్‌–లో 2వ తరగతి చదువుతున్న అలీజా బుకారి స్కేటింగ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరి మెడల్‌ సొంతం చేసుకుంది. సత్తా చాటిన అలీజా బుకారిని పాఠశాల యాజమాన్యం, కుటుంబ సభ్యులు అభినందించారు.

సంగీత విద్యార్థులకు గుడిమల్కాపూర్‌లో పరీక్ష కేంద్రం


వరలక్ష్మి

గోల్కొండ: ఈ ఏడాది తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఇక్కడే పరీక్ష కేంద్రం ఉంటుందని గుడిమల్కాపూర్‌లోని ప్రభుత్వ అన్నమాచార్య సంగీత, నృత్య కళాశాల ప్రిన్సిపల్‌ వరలక్ష్మి తెలిపారు. ఈ సంవత్సరం జూన్‌లో జరిగే పరీక్షల కోసం డిప్లమా, సర్టిఫికెట్‌ కోర్సుల విద్యార్థులు ఇక్కడే ఫీజు చెల్లించవచ్చని సర్టిఫికెట్‌ కోర్సు ఫీజు రూ.4500, డిప్లమా ఫీజు రూ.4800 ఉంటుందన్నారు. ఈ ఏడాది తమ కళాశాలకు పరీక్ష కేంద్రంగా అనుమతి వచ్చిందని మార్చి 3వ ఫీజు చెల్లించవచ్చన్నారు.

వేములవాడలో మహతి ఆర్ట్స్‌ కళాకారుల గాత్ర కచేరీ


గాత్ర కచేరీలో చేస్తున్న వింజమూరి లక్ష్మి బృందం

నాంపల్లి: వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వరి దేవాలయంలో రెండు రోజుల పాటు జరిగిన మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలో నగరానికి చెందిన మహతి ఆర్ట్స్‌ కళాకారులు గాత్ర కచేరీతో అలరించారు. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ పక్షాన మహతి ఆర్ట్స్‌ కళాకారులు వేడుకల్లో ప్రదర్శనలిచ్చే మహాద్భాగ్యం లభించింది. గురువు వింజమూరి లక్ష్మిబృందం క్లాసికల్‌ కర్ణాటక భక్తి సంగీతాన్ని ప్రదర్శించి మంత్రముగ్ధులను చేశారు. ఈ అవకాశాన్ని కల్పించిన సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణకు కళాకారులు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రాండ్‌ లాడ్జిలో రికార్డు చోరీ

నాంపల్లి: లాడ్జిలోని రికార్డును చోరీ చేసిన ఘటన హబీబ్‌నగర్‌ పోలీస్‌ స్టేషన్‌ పరిధిలో చోటు చేసుకుంది.యూసుఫియన్‌ దర్గా సమీపంలోని ఓ లాడ్జిలో ఇద్దరు వ్యక్తులు వచ్చి మేనేజర్‌ దృష్టి మరల్చి రికార్డు పుస్తకాన్ని దొంగలించారు. అయితే.. రికార్డు పుస్తకాన్ని ఎందుకు దొంగలించారో తెలియాల్సి ఉంది. రికార్డు పుస్తకాన్ని ఎత్తుకెళ్లడంతో పోలీసుల దృష్టి గ్రాండ్‌ లాడ్జిపై పడింది. ఇందులో ఎవరెవరూ బస చేశారు. ఏయే కార్యకలాపాలు చేపట్టారు. వీరిలో ఎవరెవరు ఉన్నారనే కోణంలో క్రైమ్‌ పోలీసులు సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలిస్తున్నారు.

అజ్మీర్‌ షరీఫ్‌ దర్గాకు చాదర్‌ పంపిన ఎమ్మెల్యే

సనత్‌నగర్‌: సనత్‌నగర్‌ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ ఆధ్వర్యంలో అజ్మీర్‌ షరీఫ్‌ దర్గాకు చాదర్‌ పంపారు. బుధవారం వెస్ట్‌మారేడ్‌పల్లిలోని తన కార్యాలయం వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బన్సీలాల్‌పేటలోని ముస్లీం బస్తీకి చెందిన షేక్‌ ముక్రం ఖదీర్, ఎక్రం ఖదీర్, ఇమ్రాన్‌ ఖదీర్‌లు ఈ నెల 28వ తేదీన అజ్మీర్‌ దర్గాలో చాదర్‌ను సమర్పిస్తారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ పార్టీ నాయకులు లక్ష్మీపతి, నాగభూషణం, ముస్లిం బస్తీవాసులు ఫహీం, అబ్బాస్, జావీద్‌ తదితరులు పాల్గొన్నారు.

సర్వం.. శివమయం

వైభవంగా శివరాత్రి వేడుకలు

- భక్తులతో పోటెత్తిన శివాలయాలు
- మార్మోగిన శివనామ స్మరణం

చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్లల్లో శివరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. శివనామ స్మరణతో ఆయా ప్రాంతాల్లోని శివాలయాలు మార్మోగాయి. వేకువజాము నుంచే ఆలయాలకు భక్తులు బారులుతీరి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. రోజంతా ఉపవాసం ఉండి శివాలయంలో జరిగే ప్రత్యేక పూజాది కార్యక్రమాల్లో పాల్గొని సాయంత్రం విరమించారు.

– చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల బృందం


బిల్వచెట్టు కింద శివ లింగానికి అభిషేకం నిర్వహిస్తున్న రాహుల్‌దాస్‌ బాబా


పూజల్లో ఉప్పుగూడ మహంకాళి దేవాలయం కమిటీ చైర్మన్‌ జనగామ మధుసూదన్‌ గౌడ్‌ కుటుంబ సభ్యులు


ఆసిఫ్‌నగర్‌ శంకర్‌నగర్‌ శివాలయంలో భక్తుల పూజలు


అలీజాకోట్లలోని జగదీష్‌ మందిరంలో బీజేపీ ఓబీసీ మోర్చ నాయకులు ప్యారసాని వెంకటేష్‌


మీరాలంమండి మహంకాళేశ్వర ఆలయంలో ప్రత్యేక అలంకరణలో అమ్మవారు


హోమంలో పాల్గొన్న ప్రవీణ్‌కుమార్‌ దంపతులు


చార్మినార్‌లోని శ్రీ మహదేవ్‌ మందిరంలో కిక్కిరిసిన భక్తులు


రహీంపురా బాబా గోవింద్‌ దాస్‌ మఠంలో పూజల్లో పాల్గొన్న భక్తులు


పూజల్లో పాల్గొన్న వారిని సన్మానించిన అధ్యక్షులు నరేష్‌ గౌడ్, నవీన్‌గౌడ్‌


రహీంపురా సురభాండేశ్వర ఆలయంలో బారులుదీరిన భక్తులు


సీతారామ్‌ భాగ్‌లోని సీతారామచంద్రజీ హనుమాన్‌ మందిరంలో..


108 జంటలతో సామూహిక రుద్రాభిషేకం


భక్తులకు పండ్లు పాలు పంపిణీ చేస్తున్న డాక్టర్‌ సురేంద్రబాబు


రహింపురా గౌడ మఠం ఆలయంలో అభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే రాజాసింగ్‌


పూజల్లో మీరాలంమండి మహంకాళేశ్వర దేవాలయం కమిటీ చైర్మన్‌గాజుల అంజయ్య


పూజల్లో దేవర శ్రీనివాస్‌


పూజల్లో పాల్గొన్న భక్తులు


పురానాపూల్‌ గౌండ్ల మఠంలో పూజలకు హాజరైన ఎమ్మెల్యే రాజాసింగ్‌


పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్‌ రాకేష్‌ జైస్వాల్‌


పూజల్లో పాల్గొన్న బోనాల శ్రీనివాస్‌


ఉమా రామలింగేశ్వర ఆలయంలో..


ఎంజేమార్కెట్‌ శివాలయంలో..


సోమేశ్వర దేవాలయంలో పూజల్లో పాల్గొన్న ఆలే జితేంద్ర దంపతులు




అశోక్‌బజార్‌ ఆలయంలో..


కిషన్‌బాగ్‌ కాశీబుగ్గ శివాలయంలో భక్తుల రద్దీ


రక్షాపురంలో అభిషేకం చేస్తున్న భక్తులు


శివనగర్‌ శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న ఆల పురుషోత్తమ్‌ రావు


కాశీబుగ్గ శివాలయంలో పూజల్లో పాల్గొన్న ప్రముఖ సంఘ సేవకుడు గోపాల్‌ సింగ్‌


అబిడ్స్‌లోని శివాలయంలో పూజలు చేసిన గోషామహల్‌ సంతోష్‌ గుప్తా


మహా శివరాత్రి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ఫిషరీష్‌ ఛైర్మన్‌ మెట్టు సాయికుమార్‌


కాశీబుగ్గ లో లింగానికి పూజలు చేస్తున్న భక్తులు

మజ్లిస్‌కు అన్ని వర్గాల ఆదరణ


ద్విచక్ర వాహనంపై బస్తీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కౌసర్‌

గోల్కొండ: మజ్లిస్‌ ప్రజల పార్టీ అని అందుకే అన్ని వర్గాల వారు ఆదరిస్తున్నారని కార్వాన్‌ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్‌ అన్నారు. బుధవారం ఆయన నానల్‌నగర్, టోలిచౌకీ డివిజన్‌లలో ద్విచక్ర వాహనంపై ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడారు. తాగునీటి, దోమల బెడద, రోడ్లపై గుంతలు వివిధ సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. టోలిచౌకీలో వేధిస్తున్న ముంపు సమస్యను పరిష్కరించేందుకు భారీ పైపులైన్‌ వేయడం జరుగుతుందన్నారు. కార్వాన్‌ నియోజకవర్గంలో తాగునీటి కొరత లేదన్నారు. తాగునీరు అందని ప్రాంతాలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రతి ఇంటికి నీరు అందించేందుకు జలమండలి వారు తాగునీటి ట్యాంకర్లు సిద్ధం చేశారన్నారు. దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.

బేగంబజార్‌..ట్రాఫిక్‌తో బేజార్‌



సాక్షి,సిటీబ్యూరో: వివిధ సామగ్రి, సరుకుల కోసం బేగం బజార్‌లో అడుగు పెడితే చాలు ట్రాఫిక్‌ చక్రబంధంలో చిక్కుకున్నట్టే. బేగంబజార్‌ ఛత్రి నుంచి కశ్మీర్‌హౌస్‌ మీదుగా మిట్టికా షేర్‌ వరకు ఉన్న దుకాణాదారులు రోడ్డును సగభాగం ఆక్రమించి సరుకు, సామగ్రి పెడుతుండటంతో కనీసం ద్విచక్రవాహనం వెళ్లలేని దుస్థితి ఏర్పడుతోంది. రంజాన్‌ మాసం ప్రారంభం కావడానికి రెండు మూడు రోజులు ఉండడంతో వివిధ జిల్లాలతో పాటు గ్రేటర్‌ పరిధిలోని వ్యాపారులు సరుకు కొనుగోలు చేయడానికి ఇక్కడికే వస్తుంటారు. ఈ సమస్యపై గతంలోనే గోషామహల్‌ ట్రాఫిక్‌ ఏసీపీ ధనలక్ష్మికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ట్రాఫిక్‌ సమస్యపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు.